జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



రంగారెడ్డి   సోమవారం 17 ఆగస్టు 2026   సంపుటి : 17   సంచిక : 27   పేజీలు : 8   వెల : 1/-   RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com




## పర్మిషన్ రద్దు చేసినా...

# నిర్మాణం ఆగుతుందా

- కూకట్‌పల్లిలో యథేచ్ఛగా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణం
- ఓపెన్ స్పేస్, మాస్టర్ ప్లాన్ రోడ్డు కబ్జా ఆరోపణలు
- రద్దు ఉత్తర్వులు కాగితాలకే పరిమితం? అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం
- టౌన్ ప్లానింగ్ నుంచి ఉన్నతాధికారుల వరకు 'ముడుపుల' ఆరోపణలు..
- సమగ్ర విచారణకు డిమాండ్

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై మరోసారి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందని గుర్తించి అనుమతిని రద్దు చేసినప్పటికీ, అదే ప్రదేశంలో బహుళ అంతస్తుల నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతుండటం స్థానికుల్లో ఆందోళనకు కారణమైంది. అధికారికంగా అనుమతి రద్దు చేసిన తర్వాత కూడా నిర్మాణం ఎలా కొనసాగుతోంది? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

అనుమతి రద్దయినా నిర్మాణం కొనసాగుతున్న అనిశ్చితి!?

కూకట్‌పల్లి సర్కిల్--52 పరిధిలోని బాలాజీనగర్‌లో సర్వే నంబర్ 1084, ప్లాట్ నంబర్ 15-21-150/104లో ఆంజు కుమారి వైష్ణవ్ యజమాని/నిర్మాణదారుగా పేర్కొంటున్న భవన నిర్మాణంపై వివాదం నెలకొంది. తొలుత పార్కింగ్ కోసం స్టిల్ట్‌తో పాటు రెండు అంతస్తులకు అనుమతి తీసుకున్నట్లు సమాచారం. అయితే, సంబంధిత స్థలం ఓపెన్ స్పేస్ జోన్‌లో ఉండటంతో పాటు మాస్టర్ ప్లాన్ రహదారి పరిధిలోకి వస్తుందని, అలాగే 2020 కటాఫ్ తేదీ తర్వాత నమోదైన అనధికార లేఅవుట్‌కు సంబంధించినదిగా అధికారులు గుర్తించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 2024 జూన్ 26న సంబంధిత అనుమతిని అధికారులు రద్దు చేసినట్లు పేర్కొంటున్నారు. అయినప్పటికీ నిర్మాణ పనులు ఆగకుండా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ప్రభుత్వ భూమిని వేలం వెయ్యరాదని వ్యతిరేకిస్తూ నిరసన

ప్రభుత్వ భూమిని విక్రయించాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న మిత్ర హిల్స్ కాలనీవాసులు



మిత్ర హిల్స్ కాలనీ పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని వేలం ద్వారా విక్రయించాలి అని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మిత్ర హిల్స్ కాలనీ వాసులు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి ఎమ్మెల్యే,శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి అయిన మాధవరం కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని మిత్ర హిల్స్ కాలనీకి విచ్చేసారు



## పార్కులు, ఆటస్థలాలు పిల్లల హక్కు, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- పార్కు స్థలాన్ని కూడా అమ్మొద్దు".. సీఎం రేవంత్‌రెడ్డికి చిన్నారుల విజ్ఞప్తి

## అంతారంలో కొలువుదీరిన మైసమ్మ-రుక్కమ్మ



- వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ..పోటెత్తిన భక్తజనం
- ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే యాదయ్య
- మూడు రోజుల మహోత్సవాలు.. బోనాలతో మహిళల సందడి
- డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో మార్మోగిన గ్రామం



# పర్మిషన్ రద్దు చేసినా... నిర్మాణం ఆగుతుందా


**కూకట్‌పల్లిలో యథేచ్ఛగా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణం**

**ఓపెన్ స్పేస్, మాస్టర్ ప్లాన్ రోడ్డు కబ్జా ఆరోపణలు**

**రద్దు ఉత్తర్వులు కాగితాలకే పరిమితం? అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం**

**టౌన్ ప్లానింగ్ నుంచి ఉన్నతాధికారుల వరకు 'ముడుపుల' ఆరోపణలు.. సమగ్ర విచారణకు డిమాండ్**




CORPORATION
REVOCATION LETTER
(REVOCATION OF THE BUILDING PERMISSION As per GHMC TG-bPASS ACT)

To,
Smt. ANJU KUMARI VAISHNAV
W/o SRI. DILJEET VAISHNAVA
R/O. H.NO.15-21-230/A, PLOT.NO.85/A,
BALAJI NAGAR, KUKATPALLY,
HYDERABAD-500072.
TELANGANA.

| | |
|---|---|
| Lr No | 404716/GHMC/9489/2024 |
| Date | 26-06-2024 |

Dear Sir/Madam,

Sub: GREATER HYDERABAD MUNICIPAL CORPORATION - Proposed construction of Individual Residential Building on Plot No/House No: PART OF PLOT.NO. 39 AND H.NO.15-21-150/104, (OLD.NO.21-150/42), Locality: BALAJI NAGAR, Survey No: 1084, Kukatpally(V), Moosapet Circle 23, Kukatpally Zone, Kukatpally(M), GHMC, Medchal - Malkajgiri(Dist) Misrepresentation of Facts - Permission Revoked - Reg.

Ref:
1. Building Registration / Self Certification vide no : 404716/GHMC/9489/2024 dated: 01-06-2024. Issued through the TG-bPASS application.
2. Post verification dt 26-06-2024.

... reference to subject & references cited, it is to inform that you have obtained building ...sion for construction of Stilt for Parking + 2 Upper Floor in Plot No/House No: PART OF ...O. 39 AND H.NO.15-21-150/104, (OLD.NO.21-150/42), Locality: BALAJI NAGAR, Survey No: ... Kukatpally(V), Moosapet Circle 23, Kukatpally Zone, Kukatpally(M), GHMC, Medchal - ...giri(Dist), based on Self Certification submitted by you and the same has been examined ... the provisions of Building Rules 2012 vide G.O.Ms No: 168 M.A, dt: 07-04-2012 & it's time ... amendments and as per the provisions of approved Master Plan etc., and it is observed ... the permission has been obtained by misrepresenting the facts as stated below:

- The proposals are in contrary to the Land Use & Master Plan Zoning Regulations.
- The site under reference is falling in the Open Space Zone as per the Master Plan.
- The applicant has not mentioned the road affected area in the application.
- The proposals are not in accordance to the Telangana Building Rules issued vide G.O.Ms.No.168, dt.07.04.2012 and its amendments.
- The proposed plot is forming part of unauthorized Layout and not applied under LRS. The plot is registered after cut-off date i.e.,26-08-2020 and has no registered link document prior to the cut-off date.
- The proposed Master Plan road is passing through the site/plot under reference.
- The plot is sub-divided into smaller plots for the purpose of obtaining permission ...

కూకట్‌పల్లి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై మరోసారి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందని గుర్తించి అనుమతిని రద్దు చేసినప్పటికీ, అదే ప్రదేశంలో బహుళ అంతస్తుల నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతుండటం స్థానికుల్లో ఆందోళనకు కారణమైంది. అధికారికంగా అనుమతి రద్దు చేసిన తర్వాత కూడా నిర్మాణం ఎలా కొనసాగుతోంది? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

**అనుమతి రద్దయినా నిర్మాణం కొనసాగుతున్న అనిశ్చితి!?**

కూకట్‌పల్లి సర్కిల్--52 పరిధిలోని బాలాజీనగర్‌లో సర్వే నంబర్ 1084, ప్లాట్ నంబర్ 15-21-150/104లో ఆంజు కుమారి వైష్ణవ్ యజమాని/నిర్మాణదారుగా పేర్కొంటున్న భవన నిర్మాణంపై వివాదం నెలకొంది. తొలుత పార్కింగ్ కోసం స్టిల్ట్‌తో పాటు రెండు అంతస్తులకు అనుమతి తీసుకున్నట్లు సమాచారం. అయితే, సంబంధిత స్థలం ఓపెన్ స్పేస్ జోన్‌లో ఉండటంతో పాటు మాస్టర్ ప్లాన్ రహదారి పరిధిలోకి వస్తుందని, అలాగే 2020 కటాఫ్ తేదీ తర్వాత నమోదైన అనధికార లేఅవుట్‌కు సంబంధించినదిగా అధికారులు గుర్తించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 2024 జూన్ 26న సంబంధిత అనుమతిని అధికారులు రద్దు చేసినట్లు పేర్కొంటున్నారు. అయినప్పటికీ నిర్మాణ పనులు ఆగకుండా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**రద్దు ఉత్తర్వులు కాగితాలకేనా?**

అనుమతి రద్దు చేసిన తర్వాత కూడా నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతి లేని నిర్మాణాన్ని నిలిపివేయాల్సిన అధికారులు ఇప్పటివరకు ఎందుకు కఠిన చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారు."అనుమతి రద్దు చేసినా నిర్మాణం ఎలా కొనసాగుతోంది? అధికారులు నిర్మాణాన్ని ఎందుకు అడ్డుకోవడం లేదు?" అంటూ స్థానికులు నిలదీస్తున్నారు. నిర్మాణ దారుడికి అధికారుల నుంచి పరోక్ష సహకారం అందుతోందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

**ముడుపుల వ్యవహారం'పై తీవ్ర ఆరోపణలు**

ఈ వ్యవహారంలో కింది స్థాయి టౌన్ ప్లానింగ్ సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు 'ప్యాకేజీ' పేరుతో ముడుపుల వ్యవహారం నడిచిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతి రద్దు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, వాటిని అమలు చేయకుండా నిర్మాణానికి అవకాశం కల్పించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

"పర్మిషన్ రద్దు కాగితాలపై మాత్రమే చూపించి, నిర్మాణాన్ని మాత్రం కొనసాగనిస్తున్నారా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అయితే, అధికారులకు ముడుపులు అందాయనే ఆరోపణలపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**మాస్టర్ ప్లాన్ రోడ్డు సంగతేంటి?**

ఈ నిర్మాణం జరుగుతున్న ప్రాంతం నుంచి మాస్టర్ ప్లాన్ రహదారి వెళ్లే అవకాశం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. మాస్టర్ ప్లాన్ రోడ్లను భవిష్యత్ ప్రజా అవసరాల కోసం రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. అలాంటి ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇస్తే భవిష్యత్‌లో రహదారి విస్తరణకు తీవ్ర ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అదేవిధంగా ఓపెన్ స్పేస్ ప్రాంతం ఆక్రమణకు గురైతే స్థానికులకు అందాల్సిన ప్రజా సౌకర్యాలపై ప్రభావం పడుతుందని వారు పేర్కొంటున్నారు.

**నియోజకవర్గంలో 'హైడ్రా' ఎక్కడ?**

ప్రభుత్వ స్థలాలు, చెరువులు, బఫర్ జోన్లు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన స్థలాల పరిరక్షణలో చర్యలు తీసుకుంటున్న హైడ్రా దృష్టికి ఈ నిర్మాణం ఎందుకు రాలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

"సామాన్యుల చిన్న నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించే అధికారులు, భారీ నిర్మాణాల విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారు?" అని వారు నిలదీస్తున్నారు. ఓపెన్ స్పేస్ లేదా మాస్టర్ ప్లాన్ రోడ్డు పరిధిలో నిర్మాణం జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విజిలెన్స్ విచారణకు డిమాండ్. ఈ మొత్తం వ్యవహారంపై రాష్ట్ర విజిలెన్స్ విభాగం సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతి రద్దు చేసిన తర్వాత కూడా నిర్మాణం ఎలా కొనసాగిందో, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, పత్రాలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో విచారించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఈ క్రమంలో స్థానికుల ప్రధాన డిమాండ్లు**

సర్కిల్--52 టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణంపై తక్షణమే సమగ్ర తనిఖీ నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే నిర్మాణాన్ని నిలిపివేయాలి. అనుమతి రద్దు ఉత్తర్వులు అమల్లో ఉంటే వాటిని కఠినంగా అమలు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఓపెన్ స్పేస్, మాస్టర్ ప్లాన్ రోడ్డు ఆక్రమణ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్థల పరిశీలన నిర్వహించాలి. ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలపై స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి. నిర్మాణానికి సంబంధించి జారీ చేసిన అనుమతులు, రద్దు ఉత్తర్వులు, తదుపరి తీసుకున్న చర్యల వివరాలను ప్రజలకు వెల్లడించాలి. అక్రమ నిర్మాణం నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

**పర్మిషన్ రద్దు చేసినా... ఆగుతామా ఏంటి?**

కూకట్‌పల్లిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో మరింత మంది నిర్మాణదారులు నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతి రద్దు చేసినా నిర్మాణం కొనసాగితే... అధికారుల ఆదేశాలకు విలువ ఏమిటి? ఓపెన్ స్పేస్, మాస్టర్ ప్లాన్ రోడ్డు రక్షణలో అధికారులు విఫలమైతే బాధ్యత ఎవరిది?

అక్రమ నిర్మాణంపై చర్యలు ఎప్పుడు?

అనే ప్రశ్నలు ఇప్పుడు కూకట్‌పల్లి ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను ప్రజల ముందుంచి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ భూమిని వేలం వెయ్యరాదని వ్యతిరేకిస్తూ నిరసన

**ప్రభుత్వ భూమిని విక్రయించాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న మిత్ర హిల్స్ కాలనీవాసులు**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** మిత్ర హిల్స్ కాలనీ పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని వేలం ద్వారా విక్రయించాలి అని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మిత్ర హిల్స్ కాలనీ వాసులు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి ఎమ్మెల్యే,శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి అయిన మాధవరం కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని మిత్ర హిల్స్ కాలనీకి విచ్చేసారు.గతంలో 1999 లో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గ ఉన్న మాధవరం కృష్ణారావు,ఆ సమయంలో ఈ భూమిని హెచ్ఎండిఏ కి ఇవ్వడం జరిగింది అని గుర్తు చేసారు.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలో ఈ ప్రభుత్వ భూమిని విక్రయించకుండ ప్రభుత్వం వేలంపాట నిర్ణయాన్ని ఉపసంహరించాలి అని కోరుతూ ప్రభుతానికి, హెచ్ఎండిఏ కమిషన్ కి,ఇతర అధికారులకి విన్నవించారు.కాలనీ వాసులకు అన్ని విషయాలలో అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిల్లలు, మహిళలు, పెద్దలు పెద్దఎత్తున స్వచ్చంధంగా వచ్చి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు తో కాలనీకి పార్క్ కావలి అని కోరుతూ ఈ ప్రభుత్వ భూమిని పార్క్ లాగా ప్రభుత్వం చేత చేయించండి అని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ లీడర్స్ అయిన హైదర్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ అరుణ్,ఓబీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.సీతారామ రాజు,ఇతర బీజేపీ హైదర్ నగర్ డివిజన్ నాయకులు కూడ వచ్చి, ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మిత్ర హిల్స్ కాలనీ కి పార్క్ లాగ అభివృద్ధి చేయాలి అని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీలు కలిసి ముందుకు వచ్చి,ఈ ప్రభుత్వ భూమిని పార్క్ లాగ మన కాలనీకి ఇవ్వాలి అని ప్రభుతానికి డిమాండ్ చేయడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ భూమిని వేలం వెయ్యరాదని వ్యతిరేకిస్తూ నిరసన

**ప్రభుత్వ భూమిని విక్రయించాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న మిత్ర హిల్స్ కాలనీవాసులు**




**శేరిలింగంపల్లి,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** మిత్ర హిల్స్ కాలనీ పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని వేలం ద్వారా విక్రయించాలి అని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మిత్ర హిల్స్ కాలనీ వాసులు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి ఎమ్మెల్యే,శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి అయిన మాధవరం కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని మిత్ర హిల్స్ కాలనీకి విచ్చేసారు.గతంలో 1999 లో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గ ఉన్న మాధవరం కృష్ణారావు,ఆ సమయంలో ఈ భూమిని హెచ్ఎండిఏ కి ఇవ్వడం జరిగింది అని గుర్తు చేసారు.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలో ఈ ప్రభుత్వ భూమిని విక్రయించకుండ ప్రభుత్వం వేలంపాట నిర్ణయాన్ని ఉపసంహరించాలి అని కోరుతూ ప్రభుతానికి, హెచ్ఎండిఏ కమిషన్ కి,ఇతర అధికారులకి విన్నవించారు.కాలనీ వాసులకు అన్ని విషయాలలో అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిల్లలు, మహిళలు, పెద్దలు పెద్దఎత్తున స్వచ్చంధంగా వచ్చి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు తో కాలనీకి పార్క్ కావలి అని కోరుతూ ఈ ప్రభుత్వ భూమిని పార్క్ లాగా ప్రభుత్వం చేత చేయించండి అని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ లీడర్స్ అయిన హైదర్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ అరుణ్,ఓబీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.సీతారామ రాజు,ఇతర బీజేపీ హైదర్ నగర్ డివిజన్ నాయకులు కూడ వచ్చి, ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మిత్ర హిల్స్ కాలనీ కి పార్క్ లాగ అభివృద్ధి చేయాలి అని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీలు కలిసి ముందుకు వచ్చి,ఈ ప్రభుత్వ భూమిని పార్క్ లాగ మన కాలనీకి ఇవ్వాలి అని ప్రభుతానికి డిమాండ్ చేయడంతో కాలనీ వాసులు



సంతోషం వ్యక్తం చేశారు.

# శ్రీలీల చేతుల మీదుగా ఘనంగా పీహెచ్‌టీ మార్కెట్ ప్రారంభం

**210 దుకాణాలతో ఉప్పల్‌లో నూతన వస్త్ర, ఆభరణాల మార్కెట్**

**ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారులకు నేరుగా.. సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులు**






**ఉప్పల్,ఆగస్టు16(ప్రజాజ్యోతి):** ఉప్పల్ బస్టాండ్ ఎదురుగా 210 దుకాణాలతో ఏర్పాటు చేసిన పీహెచ్‌టీ మార్కెట్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై మార్కెట్‌ను ప్రారంభించారు. చేనేత, వస్త్రాలు, దుస్తులు, ఆభరణాలు తదితర ఉత్పత్తులు ఒకే చోట లభించేలా మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పీహెచ్‌టీ మార్కెట్ మేనేజింగ్ పార్ట్‌నర్స్ గడ్డం వెంకటేష్, గుజ్జ సత్యం, వనం నరసింహ, గోషిక కృష్ణ, చిరందాస్ ధనుంజయ మాట్లాడుతూ.. ఉత్పత్తిదారుల నుంచి నేరుగా వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించడమే తమ లక్ష్యమన్నారు. మార్కెట్‌లో చీరలు,చేనేత,ఖాదీ, మహిళలు, పురుషులు, చిన్నారుల దుస్తులు, టైలరింగ్, ఫ్యాన్సీ, బంగారు ఆభరణాలు, హస్తకళలకు సంబంధించిన దుకాణాలు ఉన్నట్లు తెలిపారు.శ్రీలీల మార్కెట్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్‌లో ఇలాంటి విస్తృతమైన షాపింగ్ వేదిక ఏర్పాటు కావడం సంతోషంగా ఉందని, పీహెచ్‌టీ మార్కెట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్తలు, దుకాణ యజమానులు, వినియోగదారులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# తాడ్‌బండ్ నల్లపోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాల వేడుకలు



**బోయిన్ పల్లి, ఆగస్టు16,(ప్రజా జ్యోతి):** శ్రావణ బోనాల జాతర సందర్భంగా తాడ్‌బండ్‌లోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయాన్ని మాజీ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పండు యాదవ్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు.భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో రాజు రెడ్డి, రాకేష్ గణేష్, అంజనేయులు, కమలాబాయి, జయంతి, గోపి, తుపాకీ అవినాష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో ఘనంగా బోనాలు.

**పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల్లో రజిత,పరమేశ్వర్ రెడ్డి దంపతుల ప్రత్యేకపూజలు**



ఉప్పల్,ఆగస్టు16(ప్రజాజ్యోతి): ఉప్పల్ లో ఆదివారం బోనాలు సందడిగా ప్రారంభమయ్యాయి. బోనాలను పురస్కరించుకొని ఉప్పల్ లోని శ్రీ పోచమ్మ, శ్రీ నల్ల పోచమ్మ ఆలయాల్లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు,బోనాలను పురస్కరించుకొని అన్ని ఆలయాల వద్ద భక్తుల కోసం సౌకర్యాలను ఏర్పాటు చేసినట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి, రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బోనాల ఏర్పాట్ల కోసం ఆయా ఆలయాల కమిటీలకు సైతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో నిధులను మంజూరు చేశారని చెప్పారు. అన్ని ఆలయాలకు ఈ నిధులు మంజూరు అయ్యేలా కృషి చేశామన్నారు. కార్యక్రమం లో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నర్సింలు కుటుంబానికి వడ్డెర సంఘం చేయూత

రూ.10 వేల ఆర్థిక సాయం.. నిత్యావసర సరుకులు అందజేత



**చేవెళ్ల ఆగస్టు 16(ప్రజా జ్యోతి):** రేగడి ఘనపురం గ్రామంలో కరెంట్ షాక్‌తో మృతి చెందిన వడ్డే నర్సింలు కుటుంబాన్ని జాతీయ వడ్డెర సంఘం అండగా నిలిచింది. సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, రాష్ట్ర అధ్యక్షుడు వల్లపు శివకుమార్, జాతీయ యువజన అధ్యక్షుడు వేముల భరత్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయంతోపాటు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి దేరంగుల రామచంద్రయ్య మాట్లాడుతూ.. వడ్డెర కుటుంబాలకు కష్టకాలంలో సంఘం అండగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ వడ్డెర బిడ్డకు అన్యాయం జరిగినా తమ సంఘం స్పందిస్తుందని తెలిపారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ముందుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్షుడు వడ్డే లింగం, ఉపాధ్యక్షులు వడ్డే మల్లేష్, వడ్డే యాదయ్య, ప్రధాన కార్యదర్శి దేరంగుల శివకుమార్, కార్యదర్శి మల్లేష్, సంయుక్త కార్యదర్శి ఇడగొట్టి లక్ష్మణ్, కోశాధికారి దేరంగుల కుమార్, వడ్డే జంగయ్య, ఇడగొట్టి మల్లేష్, వడ్డే గణేష్, వడ్డే రాజు, వడ్డే రవి, వడ్డే శ్రీనివాస్, వడ్డే సాయిరాం (న్యాయవాది) తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో శ్రీ నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 16(ప్రజా జ్యోతి )** గాజులరామారంలో శ్రీ నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ అమ్మవార్ల దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు...

అనంతరం కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విజయ్ కుమార్, కిరణ్, వెంకటస్వామి, రవి, జ్ఞానేశ్వర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యాము సాగర్, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# శివాలయ నగర్ నూతన అసోసియేషన్ కమిటీ ప్రమాణ స్వీకారం



**సురారం, ఆగస్టు 16: ప్రజా జ్యోతి** సురారం డివిజన్ పరిధిలోని శివాలయ నగర్ కాలనీలో నూతన అసోసియేషన్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డితో కలిసి జీహెచ్ఎంసీ సురారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పి. శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఎన్నికైన సందీప్ రెడ్డి, ప్రదీప్, రేవంత్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. శివాలయ నగర్ కాలనీ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు ప్రజాసేవలో విజయవంతంగా ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలిపారు.

# రహేజా విస్తా అపార్ట్మెంట్స్‌లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ సంబరాలు



**ఉప్పల్,ఆగస్టు16(ప్రజాజ్యోతి)** హెచ్ఎంటి నగర్ డివిజన్‌లోని రహేజా విస్తా అపార్ట్మెంట్స్‌లో బోనాల పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అపార్ట్మెంట్ వాసులు తొలిసారిగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించి, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అపార్ట్మెంట్ వాసులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా అపార్ట్మెంట్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు,యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులు, రహేజా విస్తా అపార్ట్మెంట్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో అపార్ట్మెంట్ వాసులందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# 22ఏ భూములపై రైతులు ఆందోళన చెందవద్దు

- వివాదాలు లేని భూములను జాబితా నుంచి తొలగిస్తాం
- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి



**చేవెళ్ల ఆగస్టు 16(ప్రజా జ్యోతి):** 22ఏ జాబితాలో ఉన్న వివాదాలు లేని భూములను పరిశీలించి నిబంధనల మేరకు తొలగిస్తామని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఆదివారం చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన 22ఏ పరిధిలోని భూ రికార్డులను పరిశీలించారు. ఆర్డీఓ పార్థసింహారెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 22ఏ పరిధిలోని వివాదాస్పద భూములను పరిశీలిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో భూముల పరిస్థితిని పరిశీలించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వివాదాలు లేని భూములను 22ఏ నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసీల్దార్ బి.కృష్ణయ్య, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వెలమకంటి దయాకర్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** మియాపూర్ ప్రాంతంలోని ఎంఎ నగర్ లో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య నివాసం వద్ద తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం నాడు లాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసిన మేకల చేరాలు ఇటీవల మృతి చెందగా రాష్ట్ర కమిటీ సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీని మార్చాలని ఏకగ్రీవంగా తీర్మానించి,రెండు గంటల పాటు చర్చించిన తర్వాత, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న వెలమకంటి దయాకర్ ను నూతన రాష్ట్ర కమిటీకి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అదేవిధంగా మరో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న పారంది స్వామిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన పోతరాజు లాలయ్య ను అదే విధంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేసిన జన్ను నరసయ్యల ను రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గా నియమించబడినది. నూతన అధ్యక్షులుగా వెలమకంటి దయాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లెల్ల జయశ్రీ, రాష్ట్ర కార్యదర్శి దప్పు నగేష్, హైదరాబాద్ గ్రేటర్ అధ్యక్షులు ఘనపురం రవిందర్, గోదారి భాగ్యలక్ష్మి, ఎన్. వి దీప, సుధారాణి, సౌజన్య, వరప్రసాద్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవేర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఎంఎల్టి కాలేజీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)** ఆవేర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ & ఎం ఎల్ టి కాలేజీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల సీఈవో శ్రీ సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఆవేర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ & ఎం ఎల్ టి డైరెక్టర్ డా. ఇర్ఫాన్ అహ్మద్, నర్సింగ్ ప్రిన్సిపాల్ శ్రీమతి పార్వతి మేడం, సీనియర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీ ఆరిఫ్, జూనియర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీ రవీన్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను విద్యార్థుల్లో పెంపొందించడంతో పాటు సమాజ అభివృద్ధికి సేవా దృక్పథంతో ముందుకు సాగాలనే సందేశాన్ని ఈ వేడుక అందించింది. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# హయత్‌నగర్ లో ఐ ఎన్టియూసి ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)** హయత్‌నగర్ లేబర్ అడ్డా వద్ద ఐఎన్టియూసి యూనియన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగౌని రవీందర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.?ఈ వేడుకల్లో ఐఎన్టియూసి రాష్ట్ర అధ్యక్షుడు ఇరుగు యాదయ్య, ఉపాధ్యక్షులు శాగంటి ప్రభాకర్, కృపాటి యాదగిరి తదితర ప్రముఖ నాయకులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో కార్మికుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఐఎన్టియూసి నిరంతరం శ్రమిస్తుందని వారు స్పష్టం చేశారు. వేడుకల్లో పాల్గొన్న కార్మికులు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటుకున్నారు.

# ఉప్పల్ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న మేకల మధుసూదన్ రెడ్డి.



**ఉప్పల్,ఆగస్టు16(ప్రజాజ్యోతి):** ఉప్పల్ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల సందర్భంగా ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనార్థం వచ్చే ఉప్పల్ ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కమిటీ సభ్యులకు,గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఉప్పల్ పట్టణ ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలియజేస్తూ, మన ఉప్పల్ గ్రామ దేవత నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆశించారు.

# ఉప్పల్ మినీ శిల్పారావంలో సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన భరతనాట్యం




**ఉప్పల్,ఆగస్టు16(ప్రజాజ్యోతి):** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గంధర్వ శాల గురువు శ్రీ శివరాజ్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మల్లారి, పుష్పాంజలి, రామ భజన్, అలరిప్పు, బొమ్మ బొమ్మ, నటేశ కౌతం, అన్నమాచార్య కీర్తన, జతిస్వరం మొదలైన అంశాలను శ్రేష్ఠ, రాజలక్ష్మి, శ్రీనిధి, అన్విత, రిషిక, అధ్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

# గౌరారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటి ఏర్పాటు

**తలకొండపల్లి,ఆమనగల్ ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గౌరారం గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం గ్రామ యువకుల ఏకగ్రీవ నిర్ణయంతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.అంబేద్కర్ యువజన కమిటీ నూతన అధ్యక్షులుగా వెంకటాపురం శివ,ఉపాధ్యక్షులుగా గోరటి రమేష్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వెంకటాపురం శివ, అధ్యక్షులు గోరటి రమేష్ లు మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాలైన విద్య,ఉద్యోగ,సామాజిక సమానత్వం కోసం గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని



సూచించారు.యువత అంతా ఐక్యంగా ఉండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిద్దాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ యువజన కమిటీ ప్రధాన కార్యదర్శులుగా శెట్టిపల్లి వీరేష్,గోరటి మహేష్, కార్యదర్శులుగా గోరటి హరికృష్ణ,శెట్టిపల్లి శ్రీశైలం,గోరటి మహేష్,కోశాధికారులుగా కలకొండ శీను,మల్లేటి శ్రావణ్,కలకొండ పెద్ద శివ అలాగే సలహాదారులుగా కలకొండ కృష్ణయ్య,గోరటి యాదయ్య,కలకొండ కుమార్,కలకొండ వెంకటయ్య,కలకొండ రాజులను ఎన్నుకోవడం జరిగింది.కొత్త కమిటీ గ్రామంలోని సమస్యలపై ప్రభుత్వ అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు, గ్రామస్తులు పాల్గొని నూతన కమిటీని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో రూ.1.16 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**కుత్బుల్లాపూర్ ఆగష్టు 16(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గాజులరామారం మరియు మహదేవపురం డివిజన్లలో రూ.1.16 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు.గాజులరామారం డివిజన్ పరిధిలో శ్రీరామ్ నగర్ లో రూ.26.50 లక్షలతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మహదేవపురం డివిజన్ పరిధిలోని యండమూరి లేఅవుట్‌లో రూ.60 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి, శివపురం కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన నిర్వహించారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్



బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందని ఆయన విమర్శించారు. ప్రజల అవసరాలను తీర్చడంలో అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు, త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమలు చేయనున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమాల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ , సిహెచ్ బుచ్చిరెడ్డి, యాము సాగర్, దంపనబోయిన శ్రీనివాస్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు శ్రీనివాసరెడ్డి, దివాకర్, వెంకటేశ్వర్ రెడ్డి, సుమన్ రెడ్డి, శ్రీధర్, తిరుపతి రెడ్డి, నాగరాజు, ప్రసాద్ రెడ్డి, మహేష్, రాజేష్ గౌడ్, ఏకాంబరం, సుమన్, ధనరాజ్, చంద్రశేఖర్ మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వాజ్‌పేయి చేసిన సేవలు చిరస్మరణీయం

**వాజ్‌పేయి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి**

**భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్**

**బాలానగర్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :** భారత రాజకీయాల్లో విలువలు, సిద్ధాంతాలు, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఘనంగా నివాళులర్పించారు. వాజ్‌పేయి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంచి మహేందర్ మాట్లాడుతూ.. దేశ సేవనే



జీవిత ధ్యేయంగా భావించి, భారతదేశ అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి అని కొనియాడారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పనిచేసిన అరుదైన రాజకీయ నాయకుడు వాజ్‌పేయి అని అన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి, జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వాజ్‌పేయి ప్రసంగాలు, దేశభక్తి, స్ఫూర్తి, ఆదర్శాలు నేటి తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.“వాజ్‌పేయి ఆశయాలను ఆచరణలో పెట్టి, ఆయన చూపిన ప్రజాసేవా మార్గంలో ముందుకు సాగడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి” అని కాంచి మహేందర్ పేర్కొన్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

# రాజేంద్రనగర్ మండలం 22-ఏ నిషేధిత జాబితాపై జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి పరిశీలన

**రాజేంద్రనగర్ తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించిన అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**

**రాజేంద్రనగర్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలో 22-ఏ నిషేధిత జాబితాకు సంబంధించిన రికార్డులు, పత్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి ఆదివారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అధ్యక్షతన సోమవారం ఉదయం నిర్వహించనున్న సమీక్షా సమావేశం నేపథ్యంలో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి తహసీల్దార్ కార్యాలయంలోని 22-ఏ నిషేధిత జాబితాను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల వారీగా 22-ఏ జాబితాలో ఉన్న భూములు, సంబంధిత రికార్డులు, ఆధార పత్రాలను పరిశీలిస్తూ వివరాలను సరి చూశారు. ప్రతి గ్రామానికి సంబంధించిన జాబితాను ఆయా రికార్డులు, డాక్యుమెంట్ల తో సరి పోల్చి పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. 22-ఏ కింద చేర్చిన భూములకు సంబంధించి అందుబాటులో ఉన్న రిజిస్టర్లు, రెవెన్యూ రికార్డులు, సంబంధిత ఉత్తర్వులు, ఇతర ఆధార పత్రాలను క్రమబద్ధంగా పరిశీలించి, ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. గ్రామాల వారీగా 22-ఏ నిషేధిత జాబితాకు సంబంధించిన



సమాచారాన్ని స్పష్టంగా, ఆధారాలతో కూడిన విధంగా సిద్ధం చేసి, రేపటి సమీక్షా సమావేశానికి అందుబాటులో ఉంచాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ రాములు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుపేదలను నివసించే ప్రాంతంలో సుమని క్లినిక్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం

ఈ ప్రాంతంలో నివసించే ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి

పిఏసీ చెర్మెన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ




**కూకట్ పల్లి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, హనుమాన్ నగర్ లో నూతన సుమని హెల్త్ అండ్ రిహాబీటేషన్ క్లినిక్ ను మాజీ కార్పొరేట్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు చంద్రకాంత్ రావు, జిల్లా గణేష్ తోపాటు కలిసి స్థానిక ఎమ్మెల్యే పిఏసీ చెర్మెన్ అరేకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ సుమని క్లినిక్ యజమాని డాక్టర్ సుకన్య ను అభినదించారు. అలాగే ఇక్కడ నివసించే కుటుంబాలు పేద మధ్యతరగతి వారు ఎక్కువగా ఉంటారని, వారికి నాణ్యమైన వైద్యం అందించాలని చెప్పారు. ఇక్కడ జనరల్ పిజిషన్, స్పీచ్ తెరాపి, పిజియో తెరాపి వైద్యులు అందుబాటులో ఉండడం విశేషం, మంచి వైద్యం అందించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీ పెద్దలు, వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతుంది

పార్కు స్థలాలను అమ్మి భవిష్యత్తును అంధకారం చేస్తుంది

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టండి... బిఆర్ఎస్ నేత అశ్వంత్ కుమార్



**కూకట్ పల్లి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :** ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ నేడు ప్రజా వ్యతిరేక పాలన చేస్తుందని బిఆర్ఎస్ నేత అశ్వంత్ దుయ్యబట్టారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు లక్ష రూపాయలకు తోడు తులం బంగారం ఇస్తానన్న రేవంత్ రెడ్డి సర్కారు నేడు ఆ లక్ష రూపాయలకు కూడా దిక్కు లేకుండా చేసిందని.. నిరుపేదల ఆడబిడ్డలకు ఉపయోగపడుతుందని ఆనాడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభిస్తే దానికి చట్టపద్ధత లేదు అంటూ దాన్ని కూడా ఆపడం ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అని అన్నారు. ఉన్న స్థలాలను అమ్మేసి డబ్బులు చేసుకుని కనీసం చిన్నపిల్లలుకు ఉపయోగపడే పార్కు స్థలాలును కూడా అమ్మి వారి భవిష్యత్తును అంధకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతిపెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. 420 అబద్ధపు హామీలను చెప్పి అధికారంలోకి వచ్చి నేడు అన్ని రంగాలను భ్రష్టు పట్టించిన ఈ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెబుతావని ప్రజలు కూడా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి వైఫల్యాన్ని ఎండగట్టే బాధ్యత తీసుకుంటామని మా నాయకుడు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలతో ముందుకు వెళ్తామని సందర్భంగా అశ్వంత్ తెలియజేశారు.

# కంటోన్మెంట్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

450 మంది విద్యార్థులకు జ్యోతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం

విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమం




**కూకట్ పల్లి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత బోయినపల్లిలోని టి.ఎం.ఆర్.ఎస్ అండ్ జె.సి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బాలుర పాఠశాలలో జ్యోతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న సుమారు 450 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల పట్ల తమ సేవాభావాన్ని చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని సేవా కార్యక్రమాలతో ముడిపెట్టి విద్యార్థులకు భోజనం అందించడం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, విద్యార్థులకు అండగా నిలవడం ద్వారా సేవా భావాన్ని మరింత విస్తరించాలనే లక్ష్యంతో జ్యోతి సేవా సంస్థ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోందని సంస్థ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పి. హనుమంతరావు, నరసింహ, వీరయ్య, రాములు, సాయి కిషోర్, విట్టల్, వెంకట్రావు, అశోక్, దయానంద్, ఉమా ప్రసాద్, గోవిందయ్య, రాజేశ్వరి తదితర జ్యోతి సేవా సంస్థ సభ్యులు పాల్గొని విద్యార్థులకు భోజనం అందజేశారు..“స్వాతంత్ర్య వేడుకలు కేవలం జెండా ఆవిష్కరణకే పరిమితం కాకుండా.. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడినప్పుడే వాటి స్ఫూర్తి మరింత బలపడుతుంది” అని సంస్థ సభ్యులు పేర్కొన్నారు. విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు తీసుకురావడం, వారికి ఆప్యాయతతో భోజనం అందించడం ద్వారా స్వాతంత్ర్య దినోత్సవాన్ని సేవా స్ఫూర్తితో జరుపుకోవడం విశేషంగా నిలిచింది.

# జాతీయ జెండాకు బదులు పాఠశాల జెండాతో ర్యాలీపై అభ్యంతరం

## పాఠశాల యాజమాన్యం తీరుపై మండిపడ్డ ఎలిమినేటి నరసింహారెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తుర్కయంజాల్‌లోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో జాతీయ జెండాకు బదులుగా ఆకుపచ్చ రంగు పాఠశాల జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించడంపై జీహెచ్ఎంసీ 53,56 డివిజన్ల బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి, స్థానిక బీజేపీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాసంస్థలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, రాజకీయ నాయకులు మువ్వన్నెల జాతీయ జెండాను గౌరవంగా ప్రదర్శిస్తూ వేడుకలు నిర్వహిస్తుండగా, విద్యార్థులతో పాఠశాల జెండాతో ర్యాలీ నిర్వహించడం ఏమిటని నరసింహారెడ్డి ప్రశ్నించారు. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించిన స్వాతంత్ర్యానికి జాతీయ జెండా ప్రతీక అని, దానికి అత్యున్నత గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, రాజ్యాంగ విలువలను పెంపొందించాల్సిన విద్యాసంస్థలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించగా కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న సంబంధిత రీజినల్ అధికారి పాఠశాలకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బీజేపీ నాయకులతో చర్చించిన అనంతరం భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండా దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని అన్నారు. విద్యాసంస్థల్లో జాతీయ జెండాకు అత్యున్నత గౌరవం కల్పించాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యానికి కారణమైన పాఠశాల ప్రిన్సిపాల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



జాతీయ పర్వదినాల్లో ప్రభుత్వ మార్గదర్శకాలు, జాతీయ జెండా గౌరవానికి సంబంధించిన నిబంధనలు కచ్చితంగా పాటించేలా అన్ని విద్యాసంస్థలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్, బచ్చిగళ్ల రమేష్, గుండ కృష్ణ, నందగిరి సురేష్, దాసు నాగరాజు, జంగమయ్య, అజయ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ భౌరంపేట్ బంగారమ్మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు

## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం ( బౌరమ్మగుడి ),



కుత్బుల్లాపూర్ ఆగష్టు 16(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ లో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ( బౌరమ్మగుడి ) ఆలయ వార్షికోత్సవం మరియు శ్రీ శ్రీ భౌరంపేట్ బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు రెండు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ భౌరంపేట్ బంగారు మైసమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.
ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి వెల్లివిరియాలని స్వామివారిని, అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జిన్నారం వెంకటేష్ గౌడ్ , మేడ్చల్ జిల్లా గ్రంధాలయం సంస్థ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్ , మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలీస్ గోవింద్ రెడ్డి , భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాచారం మురళీ యాదవ్ , ఆలయ కమిటీ అధ్యక్షులు ఎం . యాదిరెడ్డి మరియు తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పత్రాలు, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా నిషేధిత ఆస్తుల జాబితా రూపొందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి

## గండిపేట తహసీల్దార్ కార్యాలయంలో 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితాపై అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి సమీక్ష






**రాజేంద్రనగర్, ఆగష్టు 16 (ప్రజా జ్యోతి)** పత్రాలు, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా నిషేధిత ఆస్తుల జాబితా రూపొందించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా జిల్లాలోని 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితా పరిశీలనలో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి ఆదివారం గండిపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆదివారం సందర్శించి 22-ఏ జాబితాను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల వారీగా ఉన్న 22-ఏ నిషేధిత ఆస్తుల వివరాలను పరిశీలించి, సంబంధిత రికార్డులు, దస్తావేజులు మరియు ఇతర ఆధారాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జాబితాలోని ప్రతి ఆస్తికి సంబంధించిన వివరాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలన చేపట్టాలని అధికారులకు సూచించారు. 22-ఏ జాబితాలో చేర్చాల్సిన లేదా కొనసాగించాల్సిన ఆస్తుల విషయంలో కేవలం రికార్డుల ఆధారంగానే కాకుండా అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయి పరిశీలన కూడా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత భూముల వాస్తవ పరిస్థితి, రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ దస్తావేజులు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే తుది జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల వారీగా నిషేధిత ఆస్తుల జాబితాను సిద్ధం చేసి, ప్రతి ఆస్తికి సంబంధించిన పత్రాలను సక్రమంగా పరిశీలించి, పూర్తి వివరాలతో నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములు మరియు 22-ఏ పరిధిలోకి వచ్చే ఇతర ఆస్తుల విషయంలో నిబంధనల ప్రకారం ప్రత్యేక శ్రద్ధతో పరిశీలన జరపాలని తెలిపారు. 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితా విషయంలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అర్హత కలిగిన ఆస్తులు అనవసరంగా జాబితాలో చేరకుండా, నిబంధనల ప్రకారం నిషేధిత పరిధిలోకి వచ్చే ఆస్తులు జాబితాలో ఉండేలా పకడ్బందీగా పరిశీలన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గండిపేట తహసీల్దార్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహం.. పాఠశాలకు చేయూత

టెన్త్ ఉత్తమ విద్యార్థులకు ప్రైజ్‌మనీ.. పాఠశాలకు సొంత నిధులతో కమాన్




చేవెళ్ల ఆగస్టు 16 (ప్రజా జ్యోతి): మల్కాపూర్ వార్డులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు సల్మా, శ్రీజ వైష్ణవిలను ప్రత్యేకంగా అభినందించారు. కౌన్సిలర్ బక్కారెడ్డి మాధవి యాదిరెడ్డి, కో -ఆప్షన్ సభ్యుడు బక్కారెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుడు నరేందర్ గౌడ్ ప్రైజ్‌మనీ అందజేసి వారిని ప్రోత్సహించారు.




**పాఠశాల అభివృద్ధికి సొంత నిధులతో..కమాన్**

మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కౌన్సిలర్ బక్కారెడ్డి మాధవి యాదిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సీహెచ్ శివరాజ్ తమ సొంత నిధులతో కమాన్ ఏర్పాటు చేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి వ్యక్తిగతంగా సహకరిస్తుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ప్రిన్సిపల్ పురం దాస్, హనుమంత్ రెడ్డి, విద్యా కమిటీ చైర్పర్సన్ కవిత రవీందర్, షరీఫ్, మోసిన్, ఉమర్ శివకుమార్ రమేష్ జైపాల్ ప్రశాంత్ హరివర్ధన్ ఉపాధ్యాయులు వార్డ్ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

బండ మైసమ్మ అమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బండి రమేష్



**కూకట్ పల్లి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** : కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్‌లో నిర్వహించిన శ్రీ బండ మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, బండ మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మూసాపేట్ డివిజన్ ప్రెసిడెంట్ తూము సంతోష్, తోట రాజు, పల్లపు సత్యనారాయణ, పల్లపు రాజు, సంపంగి సంపంగి, మొక్కల రాజేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి నేత్రాలే ఎంతో ప్రధానమైనవి

రాష్ట్ర రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

శంషాబాద్ లో శృతి హై కేర్ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, ఆగష్టు 16 (ప్రజా జ్యోతి)** మనిషికి నేత్రాలే ఎంతో ప్రధానమైనవని రాష్ట్ర రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. డాక్టర్ శృతి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శృతి హైకేర్ సెంటర్ హాస్పిటల్ లో ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి రాష్ట్ర రవాణా బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ఐ హాస్పిటల్లో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఐ స్పెషలిస్ట్ డాక్టర్ శృతి శంషాబాద్ లో వచ్చే కంటి దావకాన పెట్టి ప్రజలకు సేవ చేయాలనుకోవడం చాలా సంతోషం అన్నారు. మనిషికి నేత్రాలే ప్రధానమైనవి అని ప్రజలకు అందుబాటులో ఉండి వారి కంటి రక్షణకు చేయవలసిన వైద్యం అందించి సేవ చేయాలని కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో లిమ్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రామ్ రాజ్,ఆర్జీఐఏ ఎసిపి శ్రీకాంత్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్, కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి శేఖర్, నాయకులు గణేష్ గుప్తా, మహేందర్ రెడ్డి, కర్ణాకర్ గౌడ్, విట్టల్ నాథ్ గౌడ్, ఆనంద్, శ్రీనివాస్ గౌడ్,ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనుమెల శ్రీనివాస్, జయసింహ, మురళి గౌడ్, మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

ఆయన ఆశయాలతో ముందుకు సాగాలి

బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి




**చేవెళ్ల ఆగస్టు 16(ప్రజా జ్యోతి)**: భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలో బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. వాజ్‌పేయి దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని అన్నారు. దేశభక్తి, నిజాయితీ, సుపరిపాలనకు ఆయన ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశ అభివృద్ధికి వాజ్‌పేయి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. వాజ్‌పేయి ఆశయాలను కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి అని అనంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువత వాజ్‌పేయి జీవితం, ఆయన ఆలోచనా విధానం నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ చేగురి ప్రవీణ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పీసరి శ్రీకాంత్‌రెడ్డి, మిర్జాగూడ ఉప సర్పంచ్ శ్రీపతి ఇంద్రసేనారెడ్డి, జయసింహారెడ్డి, పాగా వెంకటేష్, వద్ల ప్రవీణ్ చారి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 30న పరిగిలో బీఎంపీ తెలంగాణ 6వ మహాసభ

బహుజన సమాజం పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలి -- పాత్లావత్ గట్ట్యా నాయక్



**పరిగి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** బహుజన్ ముక్తి పార్టీ (బీఎంపీ) తెలంగాణ రాష్ట్ర 6వ మహాసభను ఈ నెల 30న పరిగి పట్టణంలోని కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి పాత్లావత్ గట్ట్యా నాయక్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ మహాసభకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, మూలనివాసి బహుజన సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో రానున్న జనగణనలో ఓబీసీ కులగణనకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయడం, ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించడం, రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చట్టబద్ధంగా అమలు చేయడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి వారి సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలపై చర్చ జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, దోమ మండల బీఎంపీ అధ్యక్షుడు రవీందర్ నాయక్, ఓబీసీ మోర్చా నాయకుడు చేర్క సత్తయ్య, బీఎంపీ నాయకులు మూడవత్ రవీందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీ అధ్యక్షుల ఎన్నిక



**యాలాల్ ఆగస్టు 16: ప్రజా జ్యోతి** జుంటుపల్లిగ్రామంలో నూతన గ్రామ కమిటీ అధ్యక్షుల ఎన్నిక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు సమావేశమై కమిటీ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ ఉపాధ్యక్షులు ఎం ఆంజనేయులు నర్సింలు పెద్దలు,కమిటీ సభ్యులు, ప్రజలు అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కమిటీ తరఫున కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో కమిటీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాణిశ్రీ రమేష్ గౌడ్ యాలాల్ సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూరు వీరేశం జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు శ్రీధర్ మాజీ మండల అధ్యక్షుడు అయ్యంగారి బీమప్ప చెన్నారం పవన్ రెడ్డి అకంపల్లి తిమ్మాయిపల్లి సర్పంచ్అమర్నాథ్ రెడ్డి అచ్యుతాపూర్ మసూద్ రెడ్డి గ్రామ  సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్ ,కలాల్ చంద్రశేఖర్ గౌడ్, విజయ్ వార్డ్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌లో సంస్థాగత కదలికలు

గాంధీభవన్ లో వికారాబాద్‌పై కీలక సమీక్ష

హాజరైన మీనాక్షి నటరాజన్



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు16(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం ఆదివారం గాంధీభవన్‌లో డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్ అధ్యక్షతన జరిగింది. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, సంస్థాగత వ్యవహారాలను పటిష్ఠం చేయడం వంటి అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ కార్యక్రమాలు, నాయకుల సమన్వయం, భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ బుయ్యని మనోహర్ రెడ్డి, ఏఐసీసీ యువజన కాంగ్రెస్ నాయకుడు కొల్కుంద సంతోష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్లు నీరజ బాల్ రెడ్డి, గడ్డం అనన్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కోటపల్లి సంతోష, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి, మైనారిటీ సెల్ చైర్మన్ ఖాజా ఆమీర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శివరామ్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోటపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

సర్పంచ్ హరిత రాఘవేందర్, డాక్టర్ సంపత్ కుమార్



**బషీరాబాద్, ఆగస్టు 16, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కాశింపూర్ గ్రామానికి చెందిన చింతకింది రాజు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ హరిత రాఘవేందర్, తాండూర్ బాలాజీ హాస్పిటల్ డాక్టర్ సంపత్ కుమార్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ హరిత రాఘవేందర్ రూ.5,000, డాక్టర్ సంపత్ కుమార్ రూ.3,000 చొప్పున మొత్తం రూ.8,000 ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచినందుకు కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసమ్మ నర్సింలు, శ్రీనివాస్, గ్రామ వార్డు మెంబర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# నాటి స్నేహం.. నేటి సందడి

20 ఏండ్ల తర్వాత ఒక్కచోట చేరిన వివేకానంద పూర్వ విద్యార్థులు




**చేవెళ్ల ఆగస్టు 16(ప్రజా జ్యోతి):** దాదాపు రెండు దశాబ్దాల తర్వాత వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల 2003--08 బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరారు. ఆదివారం చేవెళ్లలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆత్మీయంగా సాగింది. నాటి స్నేహితులను కలుసుకున్న విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్తలు శ్రీశైలం, రామన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగి జీవితంలో రాణించినప్పుడే గురువులకు నిజమైన గుర్తింపు లభిస్తుందని అన్నారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శేఖర్, బ్రహ్మం, పున్నయ్య, వెంకట్, కామర్స్ శ్రీనివాస్, మనోహర్, వెంకన్న, టి.శ్రీనివాస్, తుల్జారాం, తెలుగు శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# సాయి పూజ--రోహిత్ గౌడ్ వివాహ వేడుకలకు ప్రముఖుల హాజరు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 16(ప్రజా జ్యోతి )** గూడ సాయి పూజ రోహిత్ గౌడ్ వివాహ వేడుకల్లో ప్రముఖులు హాజరు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కొంపెల్లి ఏఎంఆర్ గార్డెన్లో ఉద్యమ నేత రాష్ట్రీయ ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ శ్రీమతి గూడవరమ్మ కుమార్తె న్యాయవాది సాయి పూజ మరియు చేర్యాల బూర్గు సత్యనారాయణ గౌడ్ టీచర్ పద్మ  కుమారుడు రోహిత్ గౌడ్ తో ఏ ఎం ఆర్ గార్డెన్ కొంపెల్లి ఫంక్షన్ హాల్ లో వేడుకలు జరిగినవి ఈ వేడుకలకు బిజెపి జాతీయ నాయకులు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ  మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్  మల్కాజ్గిరి మాజీ ఎంపీ కేంద్రమంత్రి  సర్వే సత్యనారాయణ  మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్  తెలంగాణ సాంస్కృతి చైర్మన్ వెన్నెల గద్దర్ కాంగ్రెస్ పార్టీ  రాష్ట్ర నాయకులు భూపతి రెడ్డి  అఖిలభారత రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య  ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి  రాష్ట్ర అధ్యక్షులు గుంజ శీను  ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షం గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి  భరత సింహారెడ్డి  అఖిలభారత రాష్ట్రీయ దళిత నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు గారు టిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మంత్రి సత్యనారాయణ జగన్ విజయ శేఖర్ గౌడ్ సిపిఐ సిపిఎం టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన పెద్దలందరికీ రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షుడు గూడఐలయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ధన్యవాదాలు తెలియజేశారుద

# చేవెళ్లకు తిరుపతిరెడ్డి.. కాంగ్రెస్ నేతల స్వాగతం

ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొన్న తిరుపతిరెడ్డి





**చేవెళ్ల ఆగస్టు 16(ప్రజా జ్యోతి):** చేవెళ్లకు వచ్చిన ఎనుముల తిరుపతిరెడ్డికి కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి,మాజీ  కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. తర్వాత ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ప్రగతి రిసార్ట్స్‌లో జరిగిన పెళ్లి వేడుకలకు తిరుపతి రెడ్డి హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పడాల ప్రభాకర్, టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, మద్దెల చింటూ, మల్గారి మల్లారెడ్డి, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఫరీన్ ఖదీర్‌పాషా, మాజీ డైరెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన ఫొటోకు అవార్డు

ఫోటోజర్నలిజం ప్రతిభ చూపిన నమస్తే తెలంగాణ శ్రవణ్ కుమార్ ను వరించిన రాష్ట్ర స్థాయి అవార్డు



**కూకట్‌పల్లి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** :తెలంగాణ స్టేట్ ఫోటోజర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూస్ ఫొటో కాంపిటీషన్--2026లో కూకట్‌పల్లి నమస్తే తెలంగాణ ఫొటోజర్నలిస్ట్ గడ్డం శ్రవణ్ కుమార్ అవార్డు అందుకున్నారు. ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా తీసిన ఫొటోకు ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ఫొటోల రూపంలో వెలుగులోకి తీసుకురావడం, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేయడం ఎంతో సంతృప్తినిచ్చే విషయమన్నారు. జర్నలిజం ద్వారా ప్రజాసేవ చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తన కృషిని గుర్తించి అవార్డుతో సత్కరించిన తెలంగాణ స్టేట్ ఫోటోజర్నలిస్ట్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను కెమెరా కంటితో చూపిస్తూ, సమాజానికి ఉపయోగపడే కథనాలకు మరింత ప్రాధాన్యం ఇస్తానని శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి


సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్



**రాజేంద్రనగర్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్ తెలిపారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోనీ సుల్తాన్ పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసి)చైర్ పర్సన్ గా గ్రామానికి చెందిన మైలారం లావణ్య సిద్దు నియమితులయ్యారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమెను భాగంగా గ్రామ సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్ శాలువాతో సత్కరించి లావణ్యసిద్దు కు శుభాకాంక్షలు తెలియజేశారు.  ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పంచాయతీ తరపున అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు ఏవున్నా సరే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పేద,  మధ్యతరగతి విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్పర్సన్ బాధ్యతలు అప్పగించినందుకు సర్పంచ్ , ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండు ఇస్తారీ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య నూతన గృహప్రవేశం...

శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్



**కొత్తూరు ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని గూడూరు మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులంతా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మెండే కృష్ణ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, సర్పంచులు జెట్ట కుమార్, మాజీ సర్పంచులు జంగయ్య, బండి రాజు, మాజీ ఎంపీటీసీలు వడ్డె బాలయ్య, లక్ష్మణ్ నాయక్, నాయకులు మధు, మల్లేష్, శ్రీశైలం, రాజు, సురేష్, మోహన్ నాయక్, చందర్, పాండు, నర్సింలు, వెంకటేష్, అశోక్, శ్యామ్, శంకర్, రాందాస్, గోపాల్, శివ, మహేష్ తదితరులు ఉన్నారు.

# వివిధ శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

వివాహ వార్షికోత్సవ వేడుకల్లో దంపతులకు శుభాకాంక్షలు.. పలు వివాహ వేడుకల్లో నూతన వధూవరులకు ఆశీర్వాదం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 16(ప్రజా జ్యోతి )** వివిధ శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు బీఆర్ఎస్ సూరారం 129 డివిజన్ ప్రెసిడెంట్ పుప్పల భాస్కర్ - వాణి సిల్వర్ జూబ్లీ(25వ వివాహ వార్షికోత్సవ) మరియు వారి తండ్రి పుప్పాల నర్సింగ్ రావు వసంత గారి గోల్డెన్ జూబ్లీ (50వ వివాహ వార్షికోత్సవ) సందర్భంగా పేట్ బషీరాబాద్ దండమూడి ఎన్క్లవ్ లో వారి నివాసంకు వెళ్లి పూలే బొకే ఇచి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు నిరంతరం ఆనందంగా, ఆరోగ్యంగా మరియు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.మేడ్చల్ మునిరాబాద్ లోని ఒన్వా కన్వెన్షన్ హాల్ లో దుండిగల్ తండా నివాసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు  జగన్ నాయక్  కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.దుండిగల్ లోని గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమంలో బాచుపల్లి నివాసులు లేట్ నారాముల్ల రాములు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.గుమ్మడిదలలోని ఎంపీఆర్ఆర్ గార్డెన్స్ లో గడ్డపోతారం వావిలాల్ నివాసులు కుమ్మరి కృష్ణ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను  ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్కులు, ఆటస్థలాలు పిల్లల హక్కు, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**
**పార్కు స్థలాన్ని కూడా అమ్మొద్దు".. సీఎం రేవంత్‌రెడ్డికి చిన్నారుల విజ్ఞప్తి**






**కూకట్ పల్లి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :** హైదర్‌నగర్ మిత్ర హిల్స్ ప్రాంతంలో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని విక్రయించవద్దంటూ స్థానికులు చేపట్టిన ఆందోళనకు చిన్నారులు సైతం మద్దతుగా నిలిచారు. తమ ఆటస్థలాన్ని కాపాడాలని, పార్కు స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించకుండా రక్షించాలని చిన్నారులు ప్రభుత్వాన్ని కోరారు. ధర్నాలో చిన్నారులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. "మేము ఆడుకోవడానికి స్థలం ఎక్కడ ఉంది? పార్కు స్థలాన్ని కూడా అమ్మేస్తే మేమెక్కడ ఆడుకోవాలి?" అంటూ వారు ప్రశ్నించారు. మిత్ర హిల్స్‌లో పిల్లలు, వృద్ధులు, స్థానిక ప్రజలకు ఉపయోగపడే పార్కు స్థలం భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికే నగరంలో ఆటస్థలాలు, పార్కుల కొరత ఉందని, ఉన్న పార్కు స్థలాలను కూడా విక్రయిస్తే పిల్లలకు ఆడుకునే అవకాశం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. "పార్కులు, ఆటస్థలాలు పిల్లల హక్కు. వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మా పార్కు స్థలాన్ని కాపాడండి" అంటూ చిన్నారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. చిన్నారులు సైతం ధర్నాలో పాల్గొని "పార్కు స్థలాన్ని అమ్మొద్దు.. మా ఆటస్థలాన్ని కాపాడండి" అంటూ నినాదాలు చేయడం అక్కడి వారిని ఆకట్టుకుంది. ప్రభుత్వం స్పందించి పార్కు స్థలాన్ని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు. పార్కు స్థలం కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు స్థానికులు ఫిర్యాదు శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్నగర్ డివిజన్ మిత్రాహిల్స్ కాలనీలో పార్కు స్థలాన్ని హెచ్ఎండిఏ అధికారులు అమ్మకం కోసం నోటిఫికేషన్ వేశారని ఎన్నో సంవత్సరాలుగా అపార్ట్మెంట్లో ప్లాట్లు కొనుక్కొని ఉద్యోగాలు చేస్తూ సాయంకాలం సమయంలో పిల్లలతో కలిసి జాగింగ్ చేస్తూ ఉండే పార్క్ స్థలాన్ని అమ్మకం చేపడుతున్నారని కాలనీవాసులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి ఫిర్యాదు చేయగా కాలనీవాసులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండున్నర ఏళ్లలో ప్రభుత్వ భూములను అమ్మడమే తప్ప ప్రజలకు ఇచ్చే సంక్షేమాలు గాలికి వదిలేసి అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నో ఏళ్లగా కాపాడుకున్న భూములను కాంగ్రెస్ సర్కార్ అమ్మేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ మిత్ర హిల్స్ కాలనీలో 2002 నుండి ప్రభుత్వ పార్కు కోసం కేటాయించిన భూమిని కాలనీలో బిల్డింగులు నిర్మించుకొని మధ్యలో పార్క్ ఉండడం వల్ల ఉదయం, సాయంకాలం పాదాచార్యులు వాకింగ్ చేసుకోవడం చిన్నపిల్లలు ఆడుకోవడానికి కాలనీకి ఆక్సిజన్ ఇచ్చే మార్పుని సైతం అమ్మడానికి హెచ్ఎండిఏ అధికారులు టెండర్ నోటీస్ వేయడంతో మిత్ర హిల్స్ కాలనీవాసులంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేనెంబర్ 65 లో ఒక ఎకరం 30 గుంటలు ప్రభుత్వ భూమి పార్కు కోసం కేటాయిస్తే దాంట్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుచరులు సైతం కబ్జాలు చేసి ఇండ్లు కట్టుకుంటే మిగిలిన పార్కు భూమిని సైతం వేలం వేసి అమ్మడానికి చూస్తుంటే ప్రజలందరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మా పార్కు మాకు కావాలని, మా పార్క్ ని అమ్మ వద్దని చిన్నపిల్లలు సైతం చెప్పే మాటలను రేవంత్ సర్కార్ విని పార్కు స్థలం వేలం వెనక్కు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సిద్ధం శ్రీకాంత్, సంజీవరెడ్డి, సుబ్బరాజు, నవతారెడ్డి, సతీష్ రావు, అనిల్ రెడ్డి, నక్క శ్రీనివాస్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 16(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 279వ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్--బి రోడ్డు, మేస్త్రీ నగర్ ప్రాంతాల్లో 8, 9, 10, 11, 12వ వీధుల్లో రోడ్ల దుస్థితి కారణంగా ప్రజల రాకపోకలకు, చిన్నారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని స్థానికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో, సిఎంసీ నిధుల ద్వారా రూ.60 లక్షల వ్యయంతో రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో, వారి చేతుల మీదుగా ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, డీసీసీ సెక్రటరీ లాయక్, అజయ్, జమీర్ రహీమ్, కలీమ్, గఫార్, ఖాజా రెహ్మాన్ ఖహీల్, ఎం.డి. ఖలీల్ ఉర్ రెహ్మాన్, హనీఫ్, నవీన్ గౌడ్, యాదగిరి, బుచ్చి రెడ్డి, అంజనేయులు, నరసింహాచారి, విశ్వనాథ్, ప్రభాకర్, అజాజ్, శ్రావణ్, విష్ణువర్ధన్ గౌడ్, కృష్ణ గౌడ్, ప్రభు గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజల మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

# సేవకు జాతీయ గుర్తింపు

**కౌన్సిలర్ దావల్‌గారి గోపాల్‌రెడ్డికి 'జాతీయ సమైక్యత అవార్డు'**




**చేవెళ్ల ఆగస్టు 16(ప్రజా జ్యోతి):** ప్రజా సేవలో ముందుంటూ సమాజ సేవకు తనవంతు కృషి చేస్తున్న చేవెళ్ల మున్సిపల్ పరిధిలో పామెన 8వ వార్డు కౌన్సిలర్ దావల్‌గారి గోపాల్‌రెడ్డికి ప్రతిష్ఠాత్మక జాతీయ సమైక్యత అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ఘనంగా ప్రదానం చేశారు. ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, 'వందే భారత్' మూవీ డైరెక్టర్ కళారత్న మల్లం రమేష్, జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్‌తేజ, వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ సినీ నటుడు పోలాప్రగడ జనార్దన్‌రావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ తదితర ప్రముఖుల చేతుల మీదుగా గోపాల్‌రెడ్డి అవార్డును అందుకున్నారు. "సేవకు గుర్తింపు.. సమైక్యతకు గౌరవం" ప్రజా సేవలో ముందుంటూ సమాజ సేవకు కృషి చేస్తున్న గోపాల్‌రెడ్డికి జాతీయ స్థాయిలో అవార్డు దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, సమాజ అభివృద్ధిలో ఆయన చేస్తున్న కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచిందని పేర్కొన్నారు.

# అంతారంలో కొలువుదీరిన మైసమ్మ--రుక్కమ్మ

**వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ..పోటెత్తిన భక్తజనం**
**ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే యాదయ్య**
**మూడు రోజుల మహోత్సవాలు.. బోనాలతో మహిళల సందడి**
**డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో మార్మోగిన గ్రామం**





**చేవెళ్ల, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో మైసమ్మ, రుక్కమ్మల విగ్రహ ప్రతిష్ఠాపన, బలిపీఠం ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి, ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 16 వరకు మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం కలశ స్థాపన, మహాగణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం ప్రత్యేక పూజలు, హోమాలు, గ్రామోత్సవం నిర్వహించారు. ధార్మిక ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

**ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే**


విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

**బోనాలతో మహిళల సందడి**

ఆదివారం మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి మైసమ్మ, రుక్కమ్మ అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. డప్పు చప్పుళ్లు, భక్తుల జయ జయధ్వానాలు, పోతురాజుల విన్యాసాలతో అంతారం గ్రామం మార్మోగింది. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. మూడు రోజుల ఉత్సవాలతో అంతారం గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావలి వెంకటేష్ బాబు, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**అమ్మవార్లను దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**



**శామీర్ పేట్,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)** అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గాడి మలక్ పేట్ గ్రామంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డిలు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాలతి మాధవ రెడ్డి, కౌన్సిలర్లు నేమూరి స్వప్న రాంప్రసాద్ గౌడ్, బండారి మౌనిక బాబ, సామల జశ్వంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,
మున్సిపల్ నాయకులు
బొమ్మక్ శ్రీనివాస్, చీరల శ్రీనివాస్, కోడూరి దినేష్
మేడ్చల్ మార్కెటింగ్ డైరెక్టర్ తుంకి భిక్షపతి మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి, రాఘవ రెడ్డి, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,
గౌడ సంఘం అధ్యక్షుడు
శంకర్ గౌడ్, సంఘం నాయకులు రాజు గౌడ్, అర్జున్ గౌడ్,
నగేష్ గౌడ్, యాదగిరి గౌడ్
గౌడ్ సంఘం సభ్యులు, మున్సిపల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్‌లో ఘనంగా మణికంఠ ట్రేడర్స్ గోదాం ప్రారంభం





**తలకొండపల్లి,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో బచ్చు జయప్రదమనోహర్ దంపతులు స్వంతంగా ఏర్పాటు చేసిన మణికంఠ ట్రేడర్స్ ధాన్యం కొనుగోలు గోదాంను ఆదివారం ప్రారంభించారు.రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై గోదాంను ప్రారంభించారు.అనంతరం బచ్చు జయప్రద మనోహర్ దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ....ప్రైవేట్ వ్యాపారులు ముందుకు వచ్చి రైతుల దగ్గర నేరుగా ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులకు తక్షణ నగదు,రవాణా ఖర్చులు తగ్గి లాభం చేకూరుతుందని అన్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వెళ్లలేని రైతులకు ఇలాంటి ప్రైవేట్ గోదాంలు ఉపయోగపడతాయని తెలిపారు.మణికంఠ ట్రేడర్స్ ద్వారా మండల రైతుల నుండి నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్ ధరకు నేరుగా కొనుగోలు చేసి,రైతులకు సరైన సమయంలో నగదు చెల్లిస్తామని గోదాం యజమానులు బచ్చు జయప్రద మనోహర్ తెలిపారు.తూకంలో పారదర్శకత పాటిస్తామని,రైతులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.యువత సొంత వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని,ఇలాంటి చొరవలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తాయని ఉప్పల వెంకటేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,తలకొండపల్లి సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్లు లలిత జ్యోతయ్య,మణెమ్మ యాదయ్య,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, సీనియర్ నాయకులు బచ్చు ఆంజనేయులు,మాజీ ఉపసర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి,కండే జగతయ్య,చిల్కం శేఖర్, శంకర్ గుప్త,ముక్తాల కృష్ణ గౌడ్,నరసింహ రెడ్డి,రొయ్యల రమేష్,బోదాస్ నరసింహ,శివ కుమార్,వివిధ గ్రామాల నాయకులు, వ్యాపారులు, రైతులు, యువకులు, నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి తలకొండపల్లిలో 'ప్రజావాణి'



**తలకొండపల్లి,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద నేటి నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో సీతారావమ్మ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మండల పరిషత్ కార్యాలయం వద్ద కొనసాగుతుందని ఆమె తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఎంపీడీవో సీతారావమ్మ సూచించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ప్రజావాణికి హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని తెలిపారు.రేషన్ కార్డులు,పెన్షన్లు, ఆరోగ్యశ్రీ,రైతు బంధు,ఇందిరమ్మ ఇళ్లు,విద్య,వైద్యం తదితర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను ఈ ప్రజావాణిలో స్వీకరిస్తామని వెల్లడించారు.రైతులు, మహిళలు, వృద్ధులు,దివ్యాంగులు తమ సమస్యలు,వినతులను నేరుగా అధికారులకు అందజేసి పరిష్కారం పొందవచ్చని సూచించారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలను ఎంపీడీవో సీతారావమ్మ కోరారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు

## విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం: కంజర్ల శేఖర్

## ప్రతిభకు నగదు బహుమతులతో అభినందన






**మొయినాబాద్ :ఆగస్టు ( ప్రజా జ్యోతి)** హిమాయత్‌నగర్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఆగస్టు 15న నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గాజ పరీక్షల్లో పాఠశాల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. పాఠశాల క్లాస్ టాపర్‌గా నిలిచిన పి. భార్గవ్ రెడ్డి 521 మార్కులు సాధించగా, ఆయనకు ప్రథమ బహుమతిగా రూ.10,000 నగదు అందించారు. ఈ బహుమతిని మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కంజర్ల శేఖర్ అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన టి. త్రిపురాంజలి 496 మార్కులు సాధించగా, రూ.5,000 నగదు బహుమతిని అందించారు. బహుమతిని మొహమ్మద్ అలీ అందజేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ నగదు బహుమతులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, హిమాయత్‌నగర్ 3వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కవిత ఎల్లేష్, యువజన సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి బాట వేస్తుందని కార్యక్రమంలో పాల్గొన్న వారు అన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు.

# పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం

మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్

మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, ఆగస్టు 16,(ప్రజాజ్యోతి)** పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగుతుందని, అర్హత గల ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తామని మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ అన్నారు.ఆదివారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని కేశవరంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులైన పులి పెద్దులు ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదలందరికి ఇండ్లను నిర్మించాలని, ప్రతీ కుటుంబం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలనే లక్ష్యంతో సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు.డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బొమ్మలపల్లి మల్లేష్ యాదవ్, స్థానిక నాయకులు యూసుఫ్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మధినాగుడాగ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ సంబరాలు

దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

అమ్మవారికి ఒడిబియ్యం, బోనాలు సమర్పించిన మహిళలు

ఆకట్టుకున్న శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మధినాగుడా డివిజన్ పరిధిలోని మధినగుడా గ్రామంలో బోనాల పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం

ఆషాఢ మాసం, శ్రావణమాసాలను పురస్కరించుకొని మదినగుడా గ్రామాల్లో శ్రావణ మాసం మొదటి ఆదివారం రోజున శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ, మల్లన్న పోచమ్మ బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. డప్పు చప్పుళ్ళ నడుమ శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ప్రజల అందరిని అలరించాయి. భక్తులు అమ్మవారి మొక్కులను చెల్లించుకుని వడిబియ్యలు పోసి నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.ఆదివారం రోజు ఉదయం నుంచే శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, మల్లన్న, పోచమ్మ దేవాలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. శివసత్తి భారతి మాట్లాడుతూ. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదినగుడా గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దివ్యాంగుల డిమాండ్లు నెరవేర్చాలి

**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)**



దివ్యాంగుల పెన్షన్‌ను ప్రభుత్వం వెంటనే రూ.6 వేలకు పెంచాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.ఎల్‌బీనగర్ పరిధిలోని చంపాపేట ప్రభుత్వ దివ్యాంగుల సదనంలో ఆదివారం సోషల్ జస్టిస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు ఎం.ఎస్.యాదవ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలును కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చామకూర రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా దివ్యాంగులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. దివ్యాంగుల పెన్షన్ పెంపుతో పాటు బస్సుల్లో ఉచిత ప్రయాణం, దివ్యాంగుల హక్కుల చట్టం అమలు వంటి హామీలను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కోరారు.దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించే పెన్షన్‌ను హామీ మేరకు పెంచకపోవడం బాధాకరమన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టాన్ని సమర్థంగా అమలు చేయకపోవడంతో పలువురు దివ్యాంగులు వేధింపులు, హింస, వివక్ష, దౌర్జన్యాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి కె.వి.గౌడ్, ప్రధాన కార్యదర్శి బాలాపూర్ బాలస్వామి, హైడ్రా ఏరియా ఇన్‌చార్జి వరంగల్ రమేష్, వికలాంగుల రాజ్యాధికార ఫోరం అధ్యక్షుడు వంశరాజ్, రామచంద్ర, శ్రీనివాస్, యాదవ్, అంజిగౌడ్, కొమర మల్లు తదితర దివ్యాంగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ శక్తి సనాతన శక్తి కార్యక్రమంలో గవర్నర్‌కు ఘన సత్కారం

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** చందానగర్‌లోని శ్రీశ్రీ శారదాపీఠ పాలిత వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీశక్తి సనాతన శక్తి కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శివప్రసాద్ శుక్లా హాజరై, శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామివారు, స్వాత్మానంద స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా శేర్లింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతమ్ కుటుంబ సమేతంగా గవర్నర్ శివప్రసాద్ శుక్లా ని మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో సనాతన ధర్మ పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై ప్రముఖులు చర్చించి, తమ అభిప్రాయాలను వెల్లడించారు. సనాతన ధర్మ విలువలు, ఆధ్యాత్మికత, ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరాన్ని వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో రజకుల కులదైవం ఈదమ్మ,మాడెలయ్య బోనాల మహోత్సవం



**తలకొండపల్లి,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో రజకుల కులదైవం శ్రీ ఈదమ్మ మరియు మాడెలయ్య బోనాల పండుగ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు, తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు రజకుల కులస్తులు సర్పంచ్ కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ... రజకుల ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకోవాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. రజకుల కులస్తులు అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రజకుల సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు.

# ఆరోగ్యానికి వైద్య శిబిరాలు అవసరం

మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డి



**చేవెళ్ల, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ముందస్తు వైద్య పరీక్షలు కీలకమని, గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయడంలో వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల పట్టణంలోని మహర్షి విద్యాలయ ప్రాంగణంలో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, ధన్వంతరి ఆయుర్వేద చికిత్సాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సమత వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అందుబాటులో ఉన్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు.శిబిరానికి చేవెళ్లతోపాటు పరిసర గ్రామాల నుంచి సుమారు 200 మంది హాజరై వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణపై అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ప్రజల నుంచి శిబిరానికి విశేష స్పందన లభించింది.

# మహారాజ్ పేట్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన 3 వ వార్డు సభ్యుడు కడమంచి లక్ష్మణ్..



**శంకర్ పల్లి: ఆగస్టు16( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండలం మహారాజ్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవ తరగతిలో అధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు రూ.5000, అంతకంటే తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు రూ.3000 నగదును మహారాజ్ పేట్ 3 వ వార్డు సభ్యుడు కడమంచి లక్ష్మణ్ అందించారు. అలాగే తొమ్మిదవ తరగతి నుండి ఒకటవ తరగతి వరకు తరగతులలో అధికమార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు రూ.2000 చొప్పున గ్రామ సర్పంచ్ వడ్ల సుజాత నరసింహ చారి ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా కడమంచి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని, గ్రామం పేరు, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం 10వ తరగతిలో ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదును అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ ముదిరాజ్, వార్డు సభ్యులు ఇర్ఫాన్, హరి ముదిరాజ్, తూర్పాటి కలమ్మ శ్రీను, గడ్డమీది మంగమ్మ, కుశాల్ విజయలక్ష్మి యాదయ్య, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్ జే ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నందమూరి దీపిక జానకిరామ్ పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు..





**శంకర్ పల్లి: ఆగస్టు16( ప్రజా జ్యోతి )** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నందమూరి జానకిరామ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నందమూరి దీపిక జానకిరామ్ పలు ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శంకర్ పల్లి మండలం మోకిలా ప్రాంతంలో రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో జీవనం సాగిస్తున్న పేదలకు అన్నదానం నిర్వహించారు. అవసరంలో ఉన్న పేదవారికి వారికి గొడుగులు ఉచితంగా పంపిణీ ఇచ్చి స్వాతంత్ర్య దినోత్సవాన్ని వారితో కలిసి సేవా స్ఫూర్తితో జరుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం జెండా ఆవిష్కరణలు, వేడుకలకే పరిమితం కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి పట్ల మన బాధ్యతను గుర్తుచేసుకునే రోజని ఈ సందర్భంగా తెలిపారు.

అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం, సమాజంలో సేవా భావాన్ని పెంపొందించడం ఎన్ జే ఆర్ ట్రస్ట్‌లి లక్ష్యాల్లో భాగమని పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాలకు స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# మొక్కుబడి నోటిఫికేషన్లు!

## ఉద్యోగ నియామకాల్లో చిత్తశుద్ధి ఏది?

**నెరవేరని ఏడాదిలో 2లక్షల ఉద్యోగాల భర్తీ**
**కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకే రేవంత్ రెడ్డి ప్రచారం**
**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడుతోన్న ఆశావాహులు**
**ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 2లక్షల మంది నిరుద్యోగులు**

**నిజామాబాద్ :** ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు విని నిరుద్యోగులు ఇప్పుడు విలవిల్లాడుతున్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాటలు విని నమ్మి మోస పోయామంటూ లబోదిబో మంటున్నారు. కేసీఆర్ పాలనలో వేలాది ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. టీజీపీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా అనేక ఉద్యోగాలు భర్తీ అయ్యాయి. ఎంతో మందికి పారదర్శకంగా ఉద్యోగాలు దక్కాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన ఎంతో మంది ఉద్యోగాల్లో చేరి విధులు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు గుప్పించి నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆంధ్రా మీడియాను అడ్డం పెట్టి అసత్య ప్రచారాలకు తెర లేపింది. కుట్రలు, కుతంత్రాలతో పాటుగా గత సర్కారుపై లేనిపోని అపవాదులు అంటగట్టి యువతను వ్యతిరేకంగా మార్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలిస్తామంటూ నమ్మబలికి ఓట్లను కొల్లగొట్టారు. దాదాపుగా 31 నెలలు దాటుతోన్న ఉద్యోగ నోటిఫికేషన్లకు దిక్కూ దివానా లేకుండా పోయింది. నిరుద్యోగులు ఉద్యమ బాట పట్టడంతో వందల ఖాళీలు ఉన్న చోట కేవలం అరకొర పోస్టులతో నోటిఫికేషన్లు ఇచ్చి మమ అనిపించే ప్రయత్నం జరుగుతోంది. మొక్కుబడిగా ఏదో చేస్తున్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం బిల్డప్ ఇస్తూ నిరుద్యోగులను వంచనకు గురి చేస్తోంది. ఇదంతా గమనిస్తోన్న యువత తీవ్ర స్థాయిలో రేవంత్ సర్కారుపై మండిపడుతున్నారు.

**కంటితుడుపుగా ఉద్యోగాలు...**

పోలీస్ శాఖలో మొత్తం 20వేల ఖాళీలు ఉన్నట్లుగా గత డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఫలితంగా నిరుద్యోగులు భారీ ఉద్యోగ నియామకాల కోసం ఎదురు చూస్తున్నారు. రెండున్నరేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ వేయకుండా తాత్సారం చేస్తూ వస్తోన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా 7వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసింది. పోలీస్, జైళ్ల శాఖ, అగ్నిమాపక శాఖల్లో ఖాళీల భర్తీకి




వేర్వేరుగా ఉద్యోగ నియామక ప్రకటనలు ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 20వేల పోలీస్ ఉద్యోగాల భర్తీకి నిరుద్యోగ యువత రోడ్డు ఎక్కి ఆందోళనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలు, ప్రకటనలపై కన్నెర్ర చేశారు. అయినప్పటికీ తూతూ మంత్రంగా ప్రకటనలతోనే ప్రభుత్వం సరిపెట్టింది. సివిల్, ఏఆర్, రిజర్వ్ విభాగాల్లో ఎస్సై, కానిస్టేబుల్ భర్తీ ప్రక్రియను చేపడుతున్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్, కామారెడ్డి జిల్లా పరిధితో పాటుగా ఎస్సై స్థాయి జోనల్ స్థాయి పోస్టులను విభజిస్తే మనకు దక్కుతున్న పోస్టుల సంఖ్య అత్యంత స్వల్పంగా ఉన్నాయి.

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో కేవలం 122, కామారెడ్డిలో 42(లోకల్ రిక్రూట్‌మెంట్‌లో 2 పోస్టులు కలుస్తున్నాయి) సివిల్ కానిస్టేబుల్ పోస్టులు ఖాళీ చూపించారు. ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులు నిజామాబాద్ కమిషనరేట్‌కు 54, కామారెడ్డికి 24(లోకల్ రిక్రూట్‌మెంట్‌లో 1 పోస్టు కలుస్తోంది) మాత్రమే చూపించారు. ఎస్సై ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారిపై రేవంత్ ప్రభుత్వం నీళ్లు చల్లింది. సివిల్ ఎస్సై ఏఆర్ ఎస్సై, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పోస్టులు బాసర జోన్‌లో 36, రాజన్న జోన్‌లో కేవలం 39 చూపించారు. టీజీఎస్పీ ఎస్సై బాసర జోన్‌లో 1, డిప్యూటీ జైలర్ 2 మాత్రమే వచ్చాయి. రాజన్న జోన్‌లో టీజీఎస్పీ ఎస్సై 2, డిప్యూటీ జైలర్ 2 పోస్టులు మాత్రమే ఉన్నాయి. మెకానిక్, డ్రైవర్లు, ఇతరత్రా ఉద్యోగాలు ఒకట్రెండు తప్పా ఉమ్మడి జిల్లాకు ఒనగూరిన లాభమే లేదు. ఉద్యోగ నియామకాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల మాటలకు వారి చేతలకు పొంతనే లేదనడానికి పోలీస్ రిక్రూట్‌మెంట్ ఉదాహారణగా నిలుస్తోంది.

**మొక్కుబడి నోటిఫికేషన్లు..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పూర్తి స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు పత్తా లేకుండా పోయింది. కేసీఆర్ హయాంలో నోటిఫికేషన్లు జారీ చేసి, దరఖాస్తులు స్వీకరించి, పరీక్షలు నిర్వహించిన వాటికి కేవలం ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలను ఈ ప్రభుత్వం ఇచ్చింది. బీఆర్ఎస్‌కు పేరు రావొద్దనే ఉద్దేశంతో నియామక పత్రాలను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. ఎల్బీ స్టేడియంలో ప్రత్యేకంగా కార్యక్రమాలను వివిధ దఫాలుగా నిర్వహించి ఆర్భాటంగా ప్రకటనలు ఇచ్చారు. ఆ తర్వాత పదుల సంఖ్యలో పోస్టులతో నోటిఫికేషన్లు ఒకట్రెండు మాత్రమే వచ్చాయి. రెండేళ్లుగా ఒక్కటంటే ఒక్క ఉద్యోగానికి నోటిఫికేషన్ జారీ కాలేదు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 నియామకాలకు నోటిఫికేషన్ జారీ కాలేదు. వీటికి సంబంధించిన నియామక ప్రక్రియ కేసీఆర్ పాలనలోనే 90శాతం పూర్తైంది. ఆ తర్వాత గ్రూప్స్ నోటిఫికేషన్లు విడుదల చేయకపోగా నిరుద్యోగులకు కపట ప్రకటనలతో నిత్యం తప్పుదారి పట్టించే విధంగా కాంగ్రెస్ సర్కారు కుటిల యత్నాలకు ప్రయత్నిస్తుండటం విడ్డూరంగా మారింది. రెండున్నరేళ్లు దాటుతున్నప్పటికీ రేవంత్ రెడ్డి మాటలు నెరవేరక పోవడంతో యువత ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పటికే ఆందోళన బాట పట్టి ఉద్యమాలు చేస్తుండటంతో పోలీసులను అడ్డం పెట్టి అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరును ఎండగడుతూ నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి మాటలను గుర్తు చేస్తూ రోడ్డు ఎక్కుతున్నారు. ఇచ్చిన మాటను నెరవేర్చాలని కోరుతున్నారు.

# మూసీ ఈఐఏలో సర్కార్ దాగుడుమూతలు

ప్రజాభిప్రాయానికి పాతర

మూసీ పునర్జీవం పేరిట కాంగ్రెస్ సర్కార్ ప్రజాభిప్రాయానికి పాతరేసింది. ప్రజా ఆకాంక్షలకు తూట్లు పొడుస్తున్నది. మూసీ ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల ప్రక్రియలో ప్రజాస్వామ్య విధానాలు, పర్యావరణ నిబంధనలను బేఖాతరు చేస్తూ రాష్ట్రస్థాయి నిపుణుల మూల్యాంకన కమిటీ(ఎస్ఈఏసీ) నిర్ణయాలు తీసుకోవడంపై పర్యావరణవేత్తలు, ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇక అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునేందుకు సబ్ కమిటీని ఏర్పాటు చేశామంటూ నమ్మించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాసంఘాలు, పర్యావరణ, సామాజిక కార్యకర్తలు, పౌరుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను బుట్టదాఖలు చేసి చోద్యం చూస్తున్నది.

మూసీ ప్రక్షాళనకు సంబంధించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ప్రత్యేక సబ్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం మార్చి 23, 2026న ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి సైంటిస్ట్ ఫర్ పీపుల్, మూసీ జన్ ఆందోళన్, సేవ్ మూసీ, తెలంగాణ జేఏసీ, హ్యూమన్ రైట్స్ ఫోరం, ఎన్విరాన్‌మెంట్ జస్టిస్ ఫోరం, పీపుల్స్ కమిటీ ఫర్ మూసీ రివర్ రిజువనేషన్‌తోపాటు వందలాది మంది నగరపౌరులు ఈమెయిల్స్, లిఖితపూర్వక వినతుల ద్వారా నివేదికలను అందించాయి. కానీ ఎస్ఈఏసీ మినిట్స్‌లో మాత్రం జూలై 15 వరకు తమకు 12 వినతులు మాత్రమే వచ్చాయని పేర్కొనడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్నది. పలు వర్గాల నుంచి వచ్చిన వినతులు, విజ్ఞప్తులు ఏమైనట్లని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. సైంటిఫిక్ నివేదికలు, అభ్యంతరాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని, తమ అభిప్రాయాలను బుట్ట దాఖలు చేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**మాటలతో బురిడి... అభిప్రాయాలకు గండి**

ఎస్ఈఏసీ సమావేశంలో ప్రాజెక్టు ప్రతిపాదకులు ఇచ్చిన



అభిప్రాయాలను సావధానంగా పట్టించుకున్న కాంగ్రెస్ పెద్దలు..సబ్ కమిటీకి ప్రజా సంఘాలు, పౌర సమాజం ఇచ్చిన అభిప్రాయాలకు గండికొట్టిందని స్పష్టం అవుతున్నది. కానీ ప్రజల అభ్యంతరాలు, అభిప్రాయాలకు ప్రాధాన్యత ఉంటుందని, అందరి ఆమోదంతోనే ప్రాజెక్టును చేపడతామంటూ మాటలతో చివరకు బురిడీ కొట్టించింది. చివరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను ప్రజా సంఘాల ప్రతినిధులు కలిసినప్పుడు కూడా అందరీ సూచనలకు గౌరవం ఉంటుందని ఇచ్చిన హామీని కూడా మూసీ మురుగులో కలిపారంటూ మండిపడుతున్నారు. ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించాల్సిన సబ్‌కమిటీనే, అభిప్రాయాలను బుట్టదాఖలు చేసినప్పుడు... ఇక ఆ కమిటీని ఎందుకు ఏర్పాటు చేసినట్లు? జనాల దృష్టిని మళ్లించడానికి ఆడిన నాటకమా? అని పౌరులు ప్రశ్నిస్తున్నారు.

**పర్యావరణ అమనుతులను తిరస్కరించాలి**

మూసీ నది తీర ప్రాంతం, మౌలిక వనరులు, ప్రజా ధనంతో ముడిపడి ఉన్న ఈ ప్రాజెక్టుపై సమగ్ర ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా ఇచ్చిన సిఫార్సులను తక్షణమే రద్దు చేయాలి. రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా ప్రాధికార సంస్థ ఎట్టి పరిస్థితుల్లోనూ మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు ఇచ్చిన పర్యావరణ అనమతులను కూడా తిరస్కరించాలి. ప్రజల నుంచి సేకరించిన వినతులు, అభిప్రాయాలను తక్షణమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి. బహిరంగ విచారణ తర్వాతే ఈ ప్రక్రియలో ప్రభుత్వం ముందడుగు వేయాలి. ప్రజా అభిప్రాయాలను కాలరాసిన చర్యలను ఉపేక్షించేది లేదు.

## వాహనదారులకు చుక్కలు చూపిస్తున్న పోలీసులు

**ఉదయం చలాన్ల వసూళ్లు..**
**సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**రంగారెడ్డి :** జిల్లా లో వాహనదారులకు పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలో వాహనదారులు రోడ్డెక్కాలంటేనే వణుకుతున్నారు. ఓ పక్క ట్రాఫిక్ పోలీసులు.. మరో పక్క లా అండ్ ఆర్డర్ పోలీసులు తనిఖీల పేరుతో బెంబేలెత్తిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చలాన్ల ద్వారా వాహనదారులను ముక్కుపిండి వసూళ్లు చేయాలని ఆదేశించడంతో ట్రాఫిక్ పోలీసులు ఉదయం చలాన్లు వసూలు చేస్తూ.. సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోడ్లపైకి వచ్చిన వాహనాలు, అక్రమ పార్కింగ్, హెల్మెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటివి లేకుంటే పెద్ద ఎత్తున చలాన్లు వేస్తున్నారు. మరోవైపు లాండ్ ఆర్డర్ పోలీసులూ డాక్యుమెంట్ల తనిఖీల పేరుతో మరోవైపు చలాన్లు బాదుతున్నారు. జిల్లా పరిధిలో హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-నాగార్జునసాగర్, హైదరాబాద్-శ్రీశైలం, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-బీజాపూర్ ప్రధాన రహదారులున్నాయి. ఈ రోడ్లలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పోలీసులు వాహనాలు, డ్రంక్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహించి చలాన్లు వసూలు చేస్తున్నారు. ఈ రహదారుల్లో ప్రయాణమంటేనే వాహనచోదకులు ఇబ్బందిపడుతున్నారు. ఈ రోడ్లలో ప్రతిరోజూ వాహనాలతో ఎప్పుడు రద్దీగా ఉండి ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నా ట్రాఫిక్ పోలీసులు మాత్రం పట్టించుకోవడంలేదని పలువురు మండిపడుతున్నారు. చలాన్ల వసూలుపై ఉన్న శ్రద్ధ.. ట్రాఫిక్‌ను క్లియర్ చేయడంపై లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలోని పలు రహదారుల్లో వాహనదారులు రోడ్డెక్కితే ట్రాఫిక్ పోలీసులు ఏదో పేరుతో చలాన్లు వేస్తున్నారని వాపోతున్నా రు. ముఖ్యంగా సాగర్ రహదారిలోని తుర్కయాంజాల్, బొంగుళూరు, మంగల్‌పల్లి, ఇబ్రహీంపట్నం, శేరిగూడ, యాచారం, మాల్ ప్రాంతాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు, వాణిజ్య, వ్యాపార సముదాయా లకు సరైన పార్కింగ్ సౌకర్యం లేదు. దీంతో క్రయవిక్రయాల కోసం వచ్చే వాహనదారులు రోడ్డుపక్కన వాహనాలను నిలిపి లోపలికెళ్లేచ్చే సరికి రూ. ఐదు వందలు, రూ. వెయ్యి, రూ. రెండువేల చలాన్లు విధిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**రోజువారీ టార్గెట్ రూ. లక్షల్లోనే..**

కాంగ్రెస్ ప్రభుత్వం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులకు ప్రతిరోజూ ఆయా ఠాణాల పరిధుల్లో వాహనదారుల నుంచి రూ. లక్షల్లో చలాన్లు విధించటంతోపాటు వసూళ్లు చేయాలని టార్గెట్లు విధించడంతో వారు ఇష్టానుసారంగా వాహనదారుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. తమ టార్గెట్లు పూర్తి చేసేందుకు గ్రామాల్లో వ్యవసాయ పొలాల నుంచి ఇండ్లకెళ్లే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించకున్నా చలాన్లు వేస్తున్నారు. ఇదెక్కడి దౌర్భాగ్యమని పొలం వద్దకు వెళ్లేందుకూ హెల్మెట్ ధరించాలా అని ప్రశ్నిస్తే పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## బషీరాబాద్ తహశీల్దార్‌కు ఉత్తమ సేవ పురస్కారం



**బషీరాబాద్, ఆగస్టు 16, ప్రజా జ్యోతి:** బషీరాబాద్ తహశీల్దార్ షాహిదా బేగంకు ఉత్తమ సేవ పురస్కారం లభించింది. విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించిన అధికారులు ఆమెకు ఉత్తమ సేవ పురస్కారం రావడం జరిగింది. బషీరాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐ నాగార్జున్ రెడ్డి కి ఉత్తమ సేవ పురస్కారం రావడం జరిగింది,ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది షాహిదా బేగం, నాగార్జున రెడ్డికి అభినందనలు తెలిపారు.

## చత్రాజీ హాస్పిటల్ తొలి వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి






**పరిగి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో డాక్టర్ సారా రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చత్రాజీ హాస్పిటల్ తొలి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని, చత్రాజీ హాస్పిటల్ గత ఏడాదిగా ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ తదితరులు పాల్గొని ఆసుపత్రి వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం హాస్పిటల్ సిబ్బందిని, వైద్యులను సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## ఆగమేఘాల మీద మరమ్మతులు

**తప్పును కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నం**
**చేపట్టిన నెల రోజులకే నిర్మాణాలు కుంగిపోవడంపై గుంభనం**
**ఏన్కూరు వద్ద సీతారామ లింక్ కాలువ సైడ్ బర్మ్‌లకు రిపేర్లు**

**వైరా :** ఏన్కూరు వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సీతారామ ప్రాజెక్టు వైరా లింక్ కాలువ సైడ్ బర్మ్.. నిర్మాణం పూర్తయిన నెల రోజులకే కుంగిపోవడం సర్వత్రా చర్చనీయాంభమైంది. ఈ విషయంపై గుంభగనంగా ఉంటున్న రేవంత్ సర్కారు.. ఆగమేఘాల మీద మరమ్మతు పనులు చేపట్టింది. వెంటనే యంత్రాలను రంగంలోకి దింపి రిపేర్లు చేసింది. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బరాజ్ వద్ద ఒక్క పిల్లర్ కూలినందుకే.. మొత్తం కాళేశ్వరమే కూలేశ్వరమైందంటూ అబద్ధాలను విస్తృతంగా ప్రచారాలు చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు సీతారామ లింక్ కాలువ సైడ్ బర్మ్ నిర్మించిన నెల రోజులకే కుంగిపోయి వరదలో కొట్టుకుపోవడంపై ఏమి సమాధానం చెబుతుందన్న ప్రశ్నలు వెల్లువెత్తున్నాయి. ఈ క్రమంలో తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు విశ్వప్రయత్నాలు మొదలుపెట్టిన కాంగ్రెస్ సర్కారు.. ఆగమేఘాల మీద మరమ్మతులు చేసింది. ఈ పనులను చూసి ముక్కున వేలేసుకోవడం స్థానిక రైతుల వంతైంది.

**నిర్మాణం పూర్తయిన నెల రోజుల్లోనే..**

ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం భద్రాద్రి జిల్లా బీజీ కొత్తూరులో సీతారామ ప్రాజెక్టును చేపట్టింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదవీకాలం పూర్తయ్యే నాటికి ప్రాజెక్టు పనులను 80 శాతం పూర్తిచేసింది. ఇంతలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలుత ఆ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది. ఆ తరువాత ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రాజెక్టు నీళ్లపై కన్నేశారు. వాటిని తమ ప్రాంతాలకు తరలించుకునే కుట్రలకు తెరలేపారు. నీటిని మొదట నిర్దేశించుకున్న విధంగా కాకుండా తమ సొంత ఆలోచనలతో వినియోగించేందుకు పూనుకున్నారు. ఇందుకోసం ప్రధాన కాలువలకు లింక్ కెనాళ్లు నిర్మించిన సీతారామ కాలువ ద్వారా గోదావరి నీటిని మళ్లించాలని చూశారు. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లా ఏన్కూరు వద్ద సీతారామ ప్రధాన కాలువకు అడ్డుగా రాజీవ్ లింక్ కెనాల్ పేరిట రూ. 72 కోట్లతో ఓ కాలువను నిర్మించారు. దీని ద్వారా గోదావరి నీటిని వైరా రిజర్వాయర్‌కు తరలించాలని, అక్కడి నుంచి నాగార్జున సాగర్ ఆయకట్టుకు అందించాలని చూశారు. అయితే, ఈ కాలువ నిర్మాణంలో భాగంగా ఏన్కూరు వద్ద నెల రోజుల క్రితం లింక్ కెనాల్ సైడ్ బర్మ్ నిర్మించారు. తాజాగా శుక్రవారం అవి కుంగిపోయాయి.

## గోదావరి జలాలు అందించాలని బీఆర్ఎస్ భారీ ధర్నా

**బచ్చన్నపేట :** వరంగల్ జిల్లా బచ్చన్నపేట మండలానికి గోదావరి జలాలను వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రైతులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, పెట్టుబడులు పెట్టిన రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేయడం కష్టంగా మారిందని, గోదావరి జలాలు అందితే మండలంలోని వేలాది ఎకరాలకు సాగునీటి భరోసా కలుగుతుందని తెలిపారు. నీటి కోసం ఎదురుచూస్తూ రోజులు గడుస్తున్నా అధికారులు స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. నీరు వస్తేనే పంటలకు భరోసా బచ్చన్నపేట మండల రైతాంగానికి గోదావరి జలాలు అత్యంత కీలకమని నాయకులు పేర్కొన్నారు. నీటి మళ్లింపు, సరఫరాలో ఏర్పడుతున్న సమస్యలను పరిష్కరించి చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చూడాలని డిమాండ్ చేశారు. మండలానికి గోదావరి జలాలు రాకుండా అడ్డుకుంటున్న వ్యక్తులకు కొందరు ఇరిగేషన్ అధికారులు వంతపాడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు సర్పంచుల ఫోరం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి , ఫోరం మండల అధ్యక్షుడు ఫిరోజ్ ఆరోపించారు. గోదావరి జలాల కోసం చేపట్టిన ధర్నాకు రైతులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో బచ్చన్నపేట ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ధర్నాలో సర్పంచులు మదికుంట రాధ, జిల్లాల భాస్కర్‌రెడ్డి, మహమ్మద్ ఆజాం, ఆరే రవికుమార్, పోతుల వెంకటేష్, దూడల కనకయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, బీఆర్ఎస్ నాయకులు , రైతులు పాల్గొన్నారు.